**తపస్య సంవత్సరము** **08.03.2015**

## సంపూర్ణ పవిత్రత - 2

**1. స్వమానము –** నేను సర్వులపై మధుర వాణి రూపీ పుష్పాలను, స్వమానాలు మరియు వరదానాల వర్షాన్ని కురిపించే పరమపవిత్ర ఆత్మను.

– పరమపవిత్ర ఆత్మనైన నేను పవిత్ర ధర్మ స్థాపన కోసం బాబాతో కలిసి ఈ భువిపైకి అవతరించాను... కలియుగంలోని అపవిత్రత నన్ను తాకలేదు... విశ్వంలోని సర్వాత్మలకు నేను పవిత్రతను దానం చెయ్యాలి...

**2. యోగాభ్యాసం –**

**1.** నా సంపూర్ణ పవిత్ర ఫరిశ్తా స్వరూపం నా ఎదుట నిల్చుని ఉంది... దానినుండి నలువైపులకు లైట్ మరియు మైట్ వ్యాపిస్తున్నాయి... అది నెమ్మది నెమ్మదిగా నడుచుకుంటూ నా దగ్గరకు వచ్చి నాలో కలిసిపోతుంది...

**2.** పవిత్ర ఫరిశ్తానైన నేను అంతరిక్షంలో స్థితి అయ్యి పూర్తి ప్రపంచంలోని అపవిత్రతా అంధకారాన్ని దూరం చేస్తున్నాను... ఆత్మలన్నీ పవిత్రంగా అవుతూ ఉన్నాయి...

**3.** సంపూర్ణ ఫరిశ్తా అయిన బ్రహ్మాబాబా తమ బాహువులను చాచి నన్ను వతనానికి పిలుస్తున్నారు... పరమపవిత్ర ఫరిశ్తానైన నేను వతనానికి చేరుకున్నాను... బాబా తమ పావన దృష్టితో నన్ను పావనం చేస్తున్నారు... ప్రకృతిలోని పంచ తత్వాలను బాబా దేవ రూపంలో ఇమర్జ్ చేసుకున్నారు... బాబాతోపాటు నేను కూడా వారికి పవిత్ర ప్రకంపనాలను ఇస్తున్నాను... తర్వాత బాబా నన్ను వతనంలో షికారుకు తీసుకువెళ్తున్నారు...

**3. ధారణ - మర్యాదాపూర్వక, సకారాత్మక మరియు శుభభావనలతో నిండిన వాణి**

– "నీరు తన మర్యాదను దాటితే వినాశనము, వాణి తన మర్యాదను దాటితే సర్వనాశనము" అని అంటారు.

**4. చింతన -**

- వాణి యొక్క పవిత్రత అంటే ఏమిటి?
- ఏమి మాట్లాడాలి, ఏమి మాట్లాకూడదు?
- వాణి గురించి బాబా చెప్పిన మహావాక్యాలు ఏమిటి?

**5. తపస్వీల కొరకు –** ప్రియమైన తపస్వీకుల్లారా!

**అ.** ఒకవేళ సంపూర్ణ పవిత్రతలో కొంచెం ఘర్షణ జరుగుతున్నా కానీ ఆశను వదులుకోకండి. ప్రతి కల్పము వికారాలపై విజయము సాధించింది మనమే. ఇప్పుడు కూడా మనమే విజయాన్ని పొందుతాము. భగవంతుని ఆశీర్వాద హస్తము మనపై ఉంది.

**ఆ.** ఓ జితేంద్ర! కేవలం కొద్ది క్షణాల ఇంద్రియ సుఖం కోసం 21 జన్మల సుఖశాంతుల రాజ్యాన్ని ఎందుకు పోగొట్టుకుంటావు? సత్యయుగ సుఖం ముందు ఇది కాకి రెట్టతో సమానమైనది. గుర్తుంచుకో, నీ 5 నిమిషాల కామాంధత నీ పూర్తి 5000 సంవత్సరాలను అంధకారమయం చేసేస్తుంది.